# ముగిసిన చేతివృత్తుల శిక్షణ

**మూలపేట(కొత్తపల్లి):** మండలంలోని మూలపేటలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మహిళలకు జరుగుతున్న చేతివృత్తులపై శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. గ్రామానికి చెందిన 30 మంది మహిళలకు చీరలపై డిజైన్లు, పెయింటింగ్ తదితరవాటిపై తర్ఫీదు ఇచ్చారు. శిక్షణ అనంతరం వారికి ధ్రువపత్రాలను అందించారు. ఇలాంటి వృత్తులు నేర్చుకోవడం వల్ల మహిళలు ఇంటివద్దే ఉంటూ స్వతహాగా ఉపాధి పొందవచ్చని ఫౌండేషన్ ప్రోగ్రామ్ లీడర్ సుధాకర్ తెలిపారు.



శిక్షణ పూర్తిచేసుకొని ధ్రువపత్రాలు పొందిన మహిళలు